ఎలివేటెడ్ కారిడార్ దరఖాస్తులను
త్వరతగతిన పరిశీలించండి

హెచ్ఎండీపీ కమిషనర్ సర్ఫరాజ్‌అహ్మద్

సిటీ బ్యూరో, ఫిబ్రవరి 22(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ లో నేషనల్ హైవే 44 కింద పారడైజ్ జంక్షన్ నుంచి డైరీ ఫామ్ రోడ్ వరకు, స్టేట్ హైవే 01 కింద పారాడైజ్ నుంచి శామీర్ పేట్ వరకు చేపట్టే ఎలివేటెడ్ కారిడార్ భూసేకరణకు అందిన అర్జీల పరిశీలన తొందరగా పూర్తి చేయాలని హెచ్ఎండీపీ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారులకు సూచించారు. ఈ మేరకు శనివారం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ సేకరణ పనుల్లో భాగంగా అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని భూ సేకరణ అధికారులను ఆదేశించారు. అనంతరం, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, నేషనల్ హైవే 44 కింద 405 కుటుంబాలకు సామాజిక సర్వే చేపట్టి పూర్తి చేశామని, స్టేట్ హైవే కింద సర్వేను త్వరలో పూర్తి చేస్తామని వివరించారు. హనుమాన్ టెంపుల్, టిమోలీ థియేటర్, బోయిన్ పల్లిలోని ముస్లిం శ్మశాన వాటికలపై ప్రజలు అందజేసిన అర్జీలను పరిశీలించి హెచ్ఎండీఏకు పంపించామని చెప్పారు. రెండు కారిడార్ల కిందకు వచ్చే వివిధ ప్రాపర్టీస్ ను మరోసారి సర్వే చేపట్టాలని భూ సేకరణ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి, డీఆర్ఓ వెంకటాచారి, ఎస్డీసీ అపర్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

బాలికపై లైంగిక దాడి

మేడ్చల్, ఫిబ్రవరి 22: బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటనపై మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం, మేడ్చల్ మండలం డబిల్‌పూర్ గ్రామానికి చెందిన అఖిల్(21), గండి మైసమ్మకు చెందిన మైనర్ బాలిక(17) కొంపల్లిలో ఒక కళాశాలలో చదువుతున్నారు. ఆ బాలికను ప్రేమ పేరుతో వెంట పడ్డాడు. మాయ మాటలతో మోసం చేసి, లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయాన్ని తెలుసుకున్న బాధితురాలి కుటుంబ సభ్యులు శనివారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 22: మన్సూరాబాద్ డివిజన్లో ఫుట్ పాత్ ఆక్రమణలపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝులిపిం చారు. ఫుట్‌పాత్, రోడ్లు ఆక్రమించి ఇష్టానుసారంగా అక్రమంగా వేసిన షెడ్లతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతుండటంతో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా జీహెచ్ఎంసీ అధికారులు చొరవ చూపారు. ఎల్బీనగర్ కామినేని చౌరస్తా నుంచి మన్సూరాబాద్ చౌరస్తా మీదుగా సహారా స్టేట్స్ కాలనీ సమీపం వరకు రోడ్డుకు ఇరువైపులా వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించారు. రెండు జేసీబీల సహకారంతో శనివారం నుంచి సాయంత్రం వరకు అక్రమ నిర్మాణాల కూల్చివేతలు జరిపారు. జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్యామ్‌సన్ పర్యవేక్షణలో అక్రమ నిర్మాణాల తొలగింపు చేపట్టారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య సుమారు 100కు పైగా ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ అధికారులు మాట్లాడుతూ.. రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మాణాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రతాప్, టీపీఎస్ అక్బర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మన్సూరాబాద్ చౌరస్తాలో జేసీబీతో ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులు

రాష్ట్రపతి నిలయంలో 27, 28న జాతీయ విజ్ఞాన వేడుకలు

బొల్లారం, ఫిబ్రవరి 22: జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27, 28 లలో బొల్లారం రాష్ట్రపతి నిలయంలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్రపతి నిలయం అధికారి రజినీ ప్రియ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజ్ఞాన ఆవిష్కరణ ప్రదర్శనలు రెండు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులు విజ్ఞానం, సాంకేతికతతో నూతన పరిణామాలు అన్వేషించుకునే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్‌అండ్ డయాగ్నస్టిక్స్(సీడీఏఎఫ్డీ), నేషనల్ రిమోట్ సెన్సింగ్‌సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ), సీఎస్ఐఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్), సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మోలక్యులర్ బయాలజీ), సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(ఎన్ఐఎన్) , నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(ఎన్జీఆర్ఐ) సంస్థలు తమ పరిశోధన, అభివృద్ధి ఆవిష్కరణలను ప్రదర్శించడానికి స్టాల్స్ ఏర్పాటు చేస్తారని వెల్లడించారు. అదే విధంగా జన విజ్ఞాన వేదిక, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ విజ్ఞాన, సాంకేతికత, వారసత్వంపై పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నారని తెలిపారు. భారతదేశంలోని శాస్త్రజ్ఞుల ఫొటో ప్రదర్శన, ప్రముఖ శాస్త్రవేత్తల అకాడమిక్స్, ఇన్నోవేటర్స్ ఆధ్వర్యంలో విజ్ఞానంలో పురోగతి, శాస్త్రంతో సరదా, సైన్సును అవగతం చేసుకోవడంతో పాటు కెరీర్లు అంతరిక్ష అన్వేషణ, శాస్త్రంలో ఆవిష్కరణలు వంటి విభిన్న ఆసక్తికర అంశాలను ఉద్దేశించి వర్క్ షాపులు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా క్విజ్, సైన్స్ మోడల్ ఎగ్జిబిషన్లు, పోస్టర్ మేకింగ్‌వంటి పోటీలు కూడా ఉంటాయని వెల్లడించారు. కావున ఆసక్తి కలిగిన విద్యార్థులు రాష్ట్రపతి నిలయం వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని, దీనికి రాష్ట్రపతి నిలయం ఫోన్ నం. 040-29560518ల సంప్రదించవచ్చని తెలిపారు.

చేతబడి చేపిస్తున్నాడని.. హత్య

కొండాపూర్, ఫిబ్రవరి 22: చేతబడి చేపిస్తున్నాడన్న నెపంతో స్నేహితులే వ్యక్తిని కొట్టి చంపిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పాలవెల్లి తెలిపిన ప్రకారం, నెహ్రూనగర్ లో ఉంటున్న నసీరుద్దీన్ చేతబడి చేపిస్తున్నాడన్న అనుమానంతో అదే కాలనీలో ఉండే స్నేహితుడు ఫక్రుద్దీన్ శుక్రవారం రాత్రి మాట్లాడేది ఉందని ఇంట్లో నుంచి బయటకు తీసుకెళ్లాడు. అప్పటికే గోపీ చెరువు వద్ద ఉన్న మరో ముగ్గురు స్నేహితులతో కలిసి మద్యం సేవించారు. చేతబడి విషయమై మాట్లాడుతూ, నసీరుద్దీన్ ను భయపెట్టేందుకు కర్రతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన నసీరుద్దీన్ స్పృహ కోల్పోయాడు. చికిత్స నిమిత్తం నసీరుద్దీన్ ను చందానగర్లోని ఓ ప్రైవేటు దవాఖానకు తీసుకు వెళ్లారు. కాగా, పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. నసీరుద్దీన్ ఒంటిపై గాయాలు ఉన్నట్లు గుర్తించారు. పోలీసులు ఫక్రుద్దీన్ తో పాటు అతని స్నేహితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లిఫ్టులో ఇరుక్కొని బాలుడి మృతి

మెహిదీపట్నం, ఫిబ్రవరి 22: లిఫ్ట్‌లో ఇరుక్కొని తీవ్ర గాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఐదేండ్ల బాలుడు అర్ణవ్ శనివారం నిలోఫర్ ఆస్పత్రిలో మృతి చెందాడు. ఈ ఘటన నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన ప్రకారం, శుక్రవారం మధ్యాహ్నం మాసబ్ ట్యాంక్ శాంతినగర్‌లోని మఫర్ కంఫర్టెక్ అపార్టుమెంటులో లిఫ్టుకు, గోడకు మధ్యలో అర్ణవ్ ఇరుక్కున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి బాలుడిని బయటకు తీశారు. గాయాలకు గురైన బాలుడిని చికిత్స కోసం నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి పరిస్థితి విషమించి శనివారం మృతి చెందాడు. పిల్లాడి మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

స్కూల్ భవనంపై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

ఉప్పల్, ఫిబ్రవరి 22: స్కూల్ భవనం పై నుంచి దూకి ఓ విద్యార్థి సూసైడ్ చేసుకున్న ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు, స్థానికుల ప్రకారం, బోడుప్పల్ ద్వారకానగర్ కు చెందిన ధర్మారెడ్డి, సంగీత దంపతుల రెండో కుమారుడు సంగారెడ్డి ఉప్పల్ న్యూ భారత్ నగర్ లోని సాగర్ గ్రామర్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. ఉదయం తరగతి గదిలో ఉపాధ్యాయుడు మందలించడంతో మనస్తాపానికి గురై క్లాస్ టీచర్ కు వాష్‌రూమ్ కి వెళ్లొస్తానని చెప్పి నాలుగు అంతస్తుల బిల్డింగ్ పై నుంచి దూకి సూసైడ్ చేసుకున్నాడు. వెంటనే స్కూల్ నిర్వాహకులు దగ్గర్లో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి చనిపోయాడని నిర్ధారణ చేశారు. మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు స్కూలుకు చేరుకున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ఎఫ్ఐ నిరసన

రామంతాపూర్, ఫిబ్రవరి 22: ఉప్పల్‌లోని సాగర్ గ్రామర్ స్కూల్‌లో విద్యార్థి పీటీ టీచర్ వేధింపులకు గురై భవనం పై నుంచి దూకి ఆత్మ హత్య చేసుకోవడ పట్ల ఎస్ఎఫ్ఐ నాయకులు స్కూల్ ముందు శనివారం నిరసన చేపట్టారు. విద్యార్థిని నిరంతరం వేధించడం, హాల్ టికెట్ ఇవ్వకుండా అవేయడం వల్ల తీవ్ర ఒత్తిడికి గురై భవనంపై నుంచి దూకాడన్నారు. దీనికి స్కూల్ మేనేజ్‌మెంట్ బాధ్యత వహించాలన్నారు. స్కూల్ అనుమతి రద్దుచేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై డీఈఓ, ఏం ఈఓ కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకులు శ్యామ్‌రావు, సభ్యులు శ్రీమాన్, రాజేశ్, అరుణ్, ప్రశాంత్ రాకేశ్, ఆకాశ్, శేఖర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పీర్జాదిగూడ, ఫిబ్రవరి 22: రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉద్యోగి మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం, కామారెడ్డి జిల్లా బాన్సువాడకు చెందిన నక్క సందీప్(32) మేడిపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ పీర్జాదిగూడలో ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి తన పల్సర్ బైక్ పై నిత్యావసర సరుకుల కోసం వెళ్తుండగా, స్థానికంగా ఉన్న రిలయన్స్ సూపర్ మార్కెట్ సమీపంలోకి రాగానే బైకు అదుపు తప్పి పక్కనే ఉన్న షట్టర్ ను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సందీప్ తలకు తీవ్ర గాయం అయ్యింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సందీప్ భార్య, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బిజినెస్ పేరుతో రూ.4.5 కోట్ల మోసం

సీసీఎస్‌లో కేసు నమోదు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 22(నమస్తే తెలంగాణ): బిజినెస్ చేద్దామంటూ మాయమాటలు చెప్పి నమ్మించి విడతల వారీగా రూ.4.5 కోట్లు తన వద్ద నుంచి తీసుకున్న కాంతి దత్ అనే వ్యక్తిపై జూబ్లీహిల్స్‌కు చెందిన జూపల్లి సౌజన్య అనే మహిళ చేసిన ఫిర్యాదు మేరకు సీసీఎస్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. తనను నమ్మించి వివిధ సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలంటూ కాంతిదత్ డబ్బులు తీసుకున్నాడని, శ్రీ స్మైరా హాస్పిటాలిటీ పేరుతో సంస్థను ప్రారంభించి తనను పార్ట్‌నర్‌గా చేసుకున్నట్లు చెప్పి బిజినెస్ చేశాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, వివిధ చోట్ల బ్రాంచ్‌లు ప్రారంభిస్తున్నట్లు చెప్పడం, డబ్బులు తీసుకోవడం, వీటితో పాటు ఆర్నమెంట్స్, హోటల్స్‌లో కూడా వివిధ రకాల పెట్టుబడులు పెట్టించాడని ఆమె పేర్కొన్నారు. అయితే, తాను నిజం తెలుసుకునే సమయానికి అసలు బిజినెస్ లేదని, చాలా చిన్నగా వ్యాపారాలు నడుపుతూ అందరినీ మోసం చేస్తున్నట్లు గ్రహించానని సౌజన్య పేర్కొన్నారు. కాగా, కాంతి దత్‌కు క్రిమినల్ చరిత్ర ఉందని, అతనిపై చర్యలు తీసుకోవాలంటూ సౌజన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యూరోప్ టూర్.. మోసం

ట్రావెల్స్ సంస్థ డైరెక్టర్‌పై చీటింగ్ కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 22: యూరోప్ టూర్ తీసుకెళ్తామంటూ డబ్బులు వసూలు చేసి మోసం చేసిన ట్రావెల్స్ సంస్థ డైరెక్టర్‌పై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.., కాప్రాలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి అనే వ్యక్తి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) సంస్థలో ప్రిన్సిపల్ టెక్నికల్ ఆఫీసర్‌గా పనిచేస్తుం టారు. 2019లో బంజారాహిల్స్ రోడ్ నం.10లోని స్టార్ ఆస్పత్రి పక్కనున్న మంత్రా హాలిడేస్ సంస్థకు వచ్చిన విష్ణువర్ధన్ రెడ్డికి సంస్థ డైరెక్టర్ శివప్రసాద్ రెడ్డి పరిచయ మయ్యాడు. తమ సంస్థ నుంచి అనేక మందిని తక్కువ వ్యయంతో వరల్డ్ టూర్ తీసుకువెళ్లామని నమ్మబలికాడు. దీంతో తనతో పాటు తన కోలీగ్ వెంకట నారాయణతో కలిసి యూరోప్ టూర్ కోసం రూ.60 వేల చొప్పున చెల్లించాడు. కాగా, కొవిడ్ కారణంగా మూడేళ్ల పాటు టూర్ తీసుకువెళ్లడం కుదరలేదు. కాగా, 2023లో శివప్రసాద్ రెడ్డి గతంలో చెప్పిన టూర్‌కు బదులుగా మాల్దీవులు, దుబాయి దేశాలకు తీసుకువెళ్లా నంటూ చెప్పారు. అయితే, ఏడాదిన్నర గడిచినా టూర్ మాట ఎత్తకపోవడంతో పాటు ఫోన్లు పనిచేయకపోవడంతో అనుమానం వచ్చి ఇటీవల పరిశీలించగా, ఆఫీస్ ఖాళీ చేసినట్లు తేలింది. తమను మోసం చేసిన శివప్రసాద్ రెడ్డి మీద చర్యలు తీసుకోవాలంటూ విష్ణువర్ధన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పో లీసులు ఐపీసీ 420, 408 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

క్రిప్టో కరెన్సీ పేర రూ.8.5 లక్షల టోకరా

నిందితుడి అరెస్ట్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 22(నమస్తే తెలంగాణ): దేశ వ్యాప్తంగా క్రిప్టో కరెన్సీ వ్యాపారులను మోసం చేసి తద్వారా సులభంగా డబ్బు సంపాదించాలని పథకం వేసి పలువురి దగ్గర డబ్బులు కొట్టేసిన బిట్‌కాయిన్ ఇండియా సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వాహకుడు రామకృష్ణారెడ్డిని సైబర్ క్రైమ్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. జూబ్లీ హిల్స్‌కు చెందిన ఒక బాధితుడు తాను రూ. 8.5 లక్షలను మోసపోయానంటూ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు సదరు నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడు రామకృష్ణారెడ్డి తన కంపెనీ ద్వారా క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ నిర్వాహకులు క్రిప్టో కరెన్సీని కొనుగోలు చేసేలా పథకం వేస్తాడు. ఆ తర్వాత కొనుగోలు చేసిన సమయంలో నిర్వహణ పేరుతో కస్టమర్ మొత్తం ఫండ్స్‌ను తాను తీసుకుని బ్యాలెన్స్ జీరోగా చూపిస్తాడు. కస్టమర్ వారిని సంప్రదించేందుకు ప్రయత్నిస్తే రెస్పాండ్ కావడం లేదంటూ పోలీసులను బాధితుడు సంప్రదించగా, సైబర్ బ్యుందం ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.సతీశ్ రెడ్డి, ఎస్ఐ పృథ్వీరాజు, పీసీఎస్ గోవిందరావు, శివశంకర్‌లు నిందితుడిని పట్టుకుని ఒక యాపిల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. క్రిప్టో కరెన్సీ మోసాలను అరికట్టాలంటే థర్డ్ పార్టీ యాప్‌లను వాడకుండా నిజమైన యాప్‌లను వాడాలని, మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

తగాదాలు తీర్చడంలో మధ్యవర్తుల పాత్ర కీలకం

అమికా మధ్య వర్తిత్వ కేంద్రం అధ్యక్షురాలు జీ జ్యోతిరావు

సిటీ బ్యూరో, ఫిబ్రవరి 22(నమస్తే తెలంగాణ): కుటుంబ తగాదాలు తీర్చడంలో మధ్యవర్తుల పాత్ర కీలకమైనదని, అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాలను కోర్టులకు ఎక్కకుండా కాపాడే బాధ్యత మధ్యవర్తులదేనని అమికా మధ్య వర్తిత్వ కేంద్రం అధ్యక్షురాలు జీ జ్యోతిరావు అన్నారు. అమికా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణ శిబిరం ముగింపు సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సుప్రీం కోర్టు మధ్యవర్తిత్వ ప్రాజెక్టు కమిటీ నిర్దేశించిన నియమావళి ప్రకారం, శిక్షణ కార్యక్రమం చేపట్టామని ఆమె అన్నారు. ప్రముఖ లాయర్లు, సీనియర్ అధికారులు, ప్రైవేట్ రంగ నిపుణులు మధ్యవర్తిత్వంలో తర్ఫీదు పొందారని చెప్పారు. శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు.

మంత్రి దామోదర రాజనరసింహకు మంద కృష్ణ క్షమాపణ చెప్పాలి: మేడి పాపయ్య

రవీంద్రభారతి, ఫిబ్రవరి 22: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కాకుండా, మాదిగలు అభివృద్ధి చెందితే తనకు పుట్టగతులు ఉండవనే దురుద్దేశంతో ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ వ్యవహరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ అన్నారు. మాదిగ జాతి బిడ్డ మంత్రి దామోదర రాజనరసింహాపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నందుకు తగిన గుణపాఠం చెబుతారని పాపయ్య మాదిగ అన్నారు. మాదిగ, మాదిగ ఉప కులాల వర్గీకరణ అమలైతే మాదిగ విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చి అభివృద్ధి చెందుతామని సంతోషపడుతుంటే, అది ఓర్వలేక మంద కృష్ణ మాదిగ మాల కులానికి చెందిన నేతగాని వెంకటేశ్‌ను వెంటబెట్టుకొని మాదిగ మంత్రి దామోదర రాజనరసింహాపై లేనిపోని అడ్డగోలు మాటలు మాట్లాడుతూ మంత్రిని మాదిగ ద్రోహి అంటూ దూషించడం మందకృష్ణ మాదిగ దిగజారుడు తనానికి నిదర్శనమని, వెంటనే మంత్రి దామోదర్ రాజనరసింహాకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మేడి పాపయ్య మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బేడ, బుడుగ జంగాల హక్కుల దండు వ్యవస్థాపక అధ్యక్షుడు తూర్పాటి హనుమంతు అధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మేడి పాపయ్య మాదిగ విచ్చేసి మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ వర్గీకరణను అడ్డుకోవడానికే షామీ అక్తార్ కమిషన్‌ను మార్చ్ 10 వరకు పొడిగించేశారని, ఇది మాదిగ విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఇప్పటికే 30 ఏండ్ల నుంచి పోరాటం చేస్తూ ఎంతో మంది ఆత్మబలిదానం చేసుకున్నారని, ఇప్పుడైనా వర్గీకరణ అమలైతే ఉద్యోగాలు వస్తాయని ఎంతో సంతోష పడుతున్న తరుణంలో మందకృష్ణ మాదిగ వ్యవహార తీరుతో మాదిగ విద్యార్థులు ఆందోళనకు గురువుతున్నారని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో జీడీ నరసింహా, సీహెచ్ యాదగిరి,శ్రీనివాస్, మేరి మాదిగ, పోనుగోటు కృపాకర్, చింతస్వామి, జన్ను కనుకరాజు మాదిగ, ఇటిక రాజు మాదిగ, బైరి వెంకటేశ్, పాలడుగు శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★శ్రీ శివ పంచాక్షరి పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. NT-327474

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-329208

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

TOURS & TRAVELS

★09/03/25: 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్); పిర్డీ: 14రో, 23యా; *07/04: రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 23యా, 10రో; *21/05 పూరి, కోణార్క్, గిరిజాదేవి 8రో, 11యా. భాస్కరరావు, Ph: 9848486847. NT-327495

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

BUSINESS

★చీలలు పుప్పుల్ల ముక్కలు కావలెను. Chindi Cut Pieces: 9960167341. NT-09040

TRAINING

★ఫోటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: 9010292255. NT-329852

PLOT FOR SALE

★HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. NT-327471

★ఆర్గానిక్ ఫార్మ్‌ల్యాండ్, నియర్ యాదగిరిగుట్ట for S.Y. 2,999/- available 5 గుంట, 10 గుంటలు 1/2 ఎకరా 1 ఎకరా మోర్ కాంటాక్ట్ డీటెయిల్స్.6304274859. NT-326649

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

★శ్రీశైలం హైవే ప్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర॥ 9396882299. NT-329051

★ఘట్‌కేసర్ @ ఔషాపూర్, కొండమడుగు మరియు బీబీ నగర్ వద్ద HMDA Plots & కమర్షియల్ Plots తక్కువ రేట్‌లో కలవు. Ph: 9704695889. NT-330555

★Srisailam Highway DTCP / Rera / Bank Loan Fecelities Commercial / Residential 100 Feet Road Facing Ready to Construction Plots. Ph: 8247506883 / 6301885921. NT-330575

★Alkapur Road, 330 Sq. yds. Plot for Sale at Rudraram Sadashivpet Highway. 9885455633. NT-329813

LAND FOR SALE

★Farmland 56020 Sq.yds. (Ac. 14.09 Gts.) Nala Converted Swimming Pool Guest House Facility, Nr. Alear, Adjacent 35 Acrs. DTCP Layout, per Sq.yds. 2,979/-. Ph: 9866014404. NT-330581

★ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్ దగ్గర జగదేవ్‌పూర్ రోడ్‌కు 0.4 Kmలో 30 గుంటల Land అమ్మకమునకు కలదు. 1 గుంటకు 3 లక్షల 50 వేలు. Ph: 8897542838. NT-1790